# మలిపొద్దులో



# నువ్వా-నేనూ

రాజ్గో మోహన్రావ్

పడక కుర్చీలో పడుకుని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు ప్రకాశరావు. అతను ఆలోచిస్తున్నది నేటి రాజకీయ సమస్యల మీద కాదు. పక్కింటి పరంధామయ్యా పాడే సైగల్ పాటలులో వున్న మాధుర్యం గురించి కాదు. బజార్లో వంకాయల ధర గురించి అసలే కాదు.

వారం రోజుల క్రితం జరిగిన సంఘటన గురించే!

"మీరేం... వర్రీ అవక్కర్లేదు మేష్టారూ! మీకు కడుపులో వున్న కురుపు ప్రారంభ దశలో వుంది. మీరు కారం... చింతపండు... నూనె మానేయాలి– అంతేకాదు ఏ విషయం మీద ఎక్కువ ఆలోచించకూడదు. ఈ వ్యాధి రావడానికి కారణం ఏమిటో మీకు తెలుసా?" ప్రకాశరావు గారూ డాక్టర్ జయకాంత్ ప్రశ్నించేడు.

"నాకు రోగం వచ్చిందన్న సంగతి మీరే చెప్పేరు... మిగిలినదీ మీరే చెప్తేనే బాగుంటుంది సార్!" అన్నాడు ప్రకాశరావు.

"ఎక్కువగా డ్రింక్ చేసిన వాళ్ళకు ఈ కడుపులో అల్సర్‌లు వస్తాయ్. ఆ అల్సర్ పెద్దది అయి... చివరకు అల్సర్ కన్నంపడి... రక్తం నోటి ద్వారాపైకి వస్తుంది. కారం ఎక్కువగా వేసిన కూరలు... భుజించడం వల్లా... వేగంగా భోజనం చేయడం వల్లా, వేళ తప్పి భోజనం చేయడం వల్లా– అల్సర్స్ వస్తాయ్! మీరు గాభరా పడవద్దు. మీకు అల్సర్ ప్రారంభంలో వుంది... ఆపరేషన్ చేస్తే... యికమీ ఆరోగ్యానికి ఢోకాలేదు. మీకు నేను నా నర్సింగ్ హోమ్‌లోనే ఆపరేషన్ చేస్తా..." అన్నాడు డాక్టర్ జయకాంత్.

"ఆపరేషన్ ముఖ్యమంటారా?... మందుల వల్ల తగ్గదా?" ప్రశ్నించేడు ప్రకాశరావు.

"మందులు వాడితే... గుణం తాత్కాలికమే!... ఆపరేషన్ వల్ల శాశ్వతమైన గుణం కనిపిస్తుంది" అన్నాడు డాక్టర్ జయకాంత్.

"అలాగా! అయితే ఆపరేషన్‌కు ఎంత అవుతుందంటారు?"

"టెస్ట్‌లూ!... బెడ్ చార్జ్‌లు.. ఆపరేషన్ థియేటర్ చార్జి... ఆపరేషన్ చార్జి అన్నీ కలిపి మొత్తం ఆరు వేలు అవుతాయ్... మీరు సొమ్ము సమకూర్చుకున్నాకే రండి ఆపరేషన్ అప్పుడే చేస్తాను. అంత వరకూ డైట్ కంట్రోలు చేయండి... యీ మాత్రం జాగ్రత్తలు తీసుకోండి..." అన్నాడు జయకాంత్.

"అలాగే డాక్టర్ వస్తా! క్లినిక్ నుంచి బయటకు వచ్చేడు. ప్రకాశరావు పార్క్‌లో కూర్చుని... ఏం చేయాలా అని ఆలోచించేడు.

ప్రకాశరావు–

కాలేజీ ఆఫ్ ఆర్ట్స్‌లో హిస్టరీ లెక్చరెర్‌గా రిటైరైపోయి ఆరేళ్ళు అయింది. నెల నెలా పించను తొమ్మిది వందలు... వుండటానికి... సీతమ్మ ధారలో ఒక యమ్. ఐ. జి. యిల్లు కొన్నాడు. (అదీ భార్య తాలూకు బంగారం గాజులు... వడ్డాణం అమ్మి) అతనికి ఇద్దరు కొడుకులు. ఇద్దరికీ పెళ్ళిళ్ళు అయిపోయేయి.

పెద్దకొడుకు ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంక్‌లో ఆఫీసరు. ఇద్దరు పిల్లలు. రెండో కొడుకు మధురలో ఒక ఫ్యాక్టరీలో ఇంజనీర్... ముగ్గురు పిల్లలు. తరుచూ తండ్రికి క్షేమ సమాచారాలతో ఉత్తరాలు రాస్తారు అంతే!

తన విషయం కొడుకుల కు రాస్తే వారు తప్పక సహాయం చేస్తారు... తన మీద కోడళ్ళకు... కొడుకులకు అభిమానమే! రాయాలి... అనుకుని ఉషారుగా లేచి ఇంటికి వెళ్ళేడు ప్రకాశరావు.

ఆ రాత్రే! ఇద్దరి కొడుకులకు వివరంగా ఉత్తరాలు రాసి మర్నాడే పోస్ట్ చేసి... వూపిరి తీసుకున్నాడు.

–"వారం రోజులు అయింది– ఇంకా అబ్బాయిల దగ్గర నుంచీ జవాబులు రాలేదు అని రెండు రోజులు నుంచీ తనలో తానే మధనపడుతున్నాడు ప్రకాశరావు. యీ మధ్య... తిన్న అన్నం అరగటం లేదు. గొంతు మంట.. కడుపు మంట ఎక్కువైపోయింది. మళ్ళీ డాక్టర్ జయకాంత్‌ను కలిసేడు. జయకాంత్ పరీక్షలు చేయించేడు... రిజల్ట్స్ వచ్చేయ్. రిజల్ట్స్ చూసేడు పెదవి విరిచేడు.

"మేష్టారూ! అల్సర్... పెద్దదౌతోంది.. దానికి తోడు మీరు బాగా వర్రీ అవుతున్నట్టు నా అనుమానం... వర్రీ వల్ల బి. పి. రైజ్ అవుతుంది. కడుపులో గేస్ ఫార్మ్ అవుతోంది.... మీరు తక్షణం డబ్బు సమకూర్చుకుంటే... ఆపరేషన్ చేసేస్తాను. ఆపరేషన్ చేస్తేనే మీకు మంచిది..." అన్నాడు డాక్టర్ జయకాంత్.

"అలాగే సార్! మా అబ్బాయిలకు ఉత్తరాలు రాసేను.. వారి నుంచి జవాబులు వచ్చేక వస్తాను..." ప్రకాశరావు కుర్చీలోంచి లేస్తూ అన్నాడు.

* * *

పడక కుర్చీలో పడుకున్నాడు ప్రకాశరావు. నడిచి వచ్చేడు ఆయాసం ఎక్కువైంది. నీరసంగా కళ్ళు మూసుకున్నాడు. మంచినీళ్ళ గ్లాసుతో అక్కడకు వచ్చింది అనసూయ. మౌనంగా వున్న భర్తను చూసింది.

"మంచినీళ్ళు తీసుకోండి" గ్లాస్ అతడికి అందించింది. గ్లాస్ అందుకుని నీళ్ళు తాగి ఖాళీ గ్లాస్ అందించేడు. ఆమె వేపు చూసి నవ్వేడు. ఆ నవ్వులో జీవంలేదు. ఆనవ్వు నలభై ఏళ్ళక్రితం అనసూయ హృదయాన్ని దోచుకుంది. ఆనవ్వే...... ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నది. ఆ నవ్వే తన సంసారాన్ని సుళువుగా ఆనందంగా నడిపింది. ఆటువంటి ఆ నవ్వులో ఈనాడు జీవం పోయింది. మొహంలో కళ తగ్గిపోయింది. డాక్టర్ ఏమన్నారో....?... వున్న బంగారం అమ్మి ఇల్లు కొన్నారు. ఆ సొమ్ము వుంటే....? బాగుణ్ను...." అనుకుంది అనసూయ.

"డాక్టర్‌గారేం చెప్పేరు?" ప్రశ్నించిదామె. ఆమె గొంతులో ఆత్రుత ధ్వనించింది.

తనతో డాక్టర్ చెప్పిన విషయాలు వివరంగా చెప్పేడు ప్రకాశరావు.

అనసూయ ఆలోచించింది. ఆమె ఆలోచనలు అలా సాగుతూ వుండగానే పోస్ట్‌మేన్ రెండు కవర్లు ప్రకాశరావుకు ఇచ్చి వెళ్ళేడు. ప్రకాశరావు కళ్ళద్దాలను పంచె కొసతో తుడుచుకుని వచ్చిన కవర్లు వెనక్కి తిప్పి చూసేడు. అతని మొహంలో

కాంతి కనిపించింది.

"అనసూయా!" పిల్చేడు.

ఆలోచనలో వున్న అనసూయ ఆలోచనలలోంచి తేరుకుని, తల ఎత్తి భర్త వేపు చూసింది.

"అబ్బాయి లిద్దరూ వుత్తరాలు రాసేరు!" అతని గొంతులో ఆనందం ప్రతిధ్వనించింది.

"చదవండి.... ఏం రాసేరో?" భర్త పక్కనున్న స్టూల్ మీద కూర్చుంటూ అంది అనసూయ.

ప్రకాశరావు పెద్ద కొడుకు రాసిన కవరు తెరిచాడు.

పూజ్యులు నాన్నగారికి –

మీ అబ్బాయి రాఘవ నమస్కరించి వ్రాయునది.

ఇక్కడ మేమంతా క్షేమం. యీ మధ్య మీ వంట్లో బాగులేదని రాసేరు. తెలిసి నేనూ మీ కోడలూ చాలా బాధపడ్డాము. ఆపరేషన్ ఈ వయసులో చేయించుకోవడం... చాలా కష్టం... మీకా అక్కడ సరైన దక్షతలేదు. అమ్మ కూడా ముసిలిదై పోయింది. మీరు నాదగ్గరకొస్తే (అమ్మతో) నాకు తెలిసిన సర్జెన్‌కు చూపించి అంతగా అవసరం అనుకుంటే ఆపరేషన్ చేయిస్తాను. అంతవరకూ మీరు మందులు వాడుతూ–వుంటే మంచిది.

ఇక పోతే–

మీకు డబ్బు పంపిద్దామనుకున్నాను. కానీ యీ నెల ఇన్సూరెన్స్.... ఇన్‌కంటేక్స్ కట్టేను– ఆ కారణాన సొమ్ము పంపలేక పోతున్నాను. మరోలా అనుకోవద్దు మీరూ అమ్మా ఎప్పుడు రావాలనుకుంటే అప్పుడు నాదగ్గరకు రండి– స్టేషన్‌కు కారులో వచ్చి తీసుకెళ్తాను.

నమస్కారాలతో –

మీ

రఘు



## మలిపొద్దులో నువ్వూ నేను

ఉత్తరం చదివి ఒక్కసారి వూపిరి తీసుకున్నాడు ప్రకాశరావు. భార్య వేపుచూసేడు.

"వాడెప్పుడూ అంతే.... వాడి... పెళ్లాం ... వాడి పిల్లలు... తప్ప .. మీ విషయం నా విషయం వాడికి అక్కర్లేదు... వాడి మీద మీకు ఎంతో ప్రేమ... వాడి వుద్యోగం కోసం ఎన్నో అవస్తలు పడి– ఉద్యోగం వేయించేరు. అధర్మం అంటూ కానీ కట్నం తీసుకోకుండా వాడు పెళ్ళి చేసుకున్నాడు. మీరు ఏనాడూ ఎవ్వరినీ చెయ్యి చాచి అడగలేదు. ఆపరేషన్ కోసం కన్నకొడుకును అడుగుతే.... వాడు ఇలా రాస్తాడా..? విశ్వాసఘాతకుడు..." కోపంగా అంది అనసూయ.

అనసూయ మాటలు విని నిరాశగా నవ్వేడు ప్రకాశరావు.

"అనసూయా!"

"ఏమండీ!"

"పెద్దవాడు విశ్వాస ఘాతకుడు... అంటున్నావ్.... మరి రెండో వాడు-" అర్థోక్తిగా ఆపేడు ప్రకాశరావు.

"వాడు వీడిలాంటి వాడు కాదండీ.... వాడు నా కొడుకు – జాలి... కరుణ.... వున్నాయ్. వాడు తప్పకుండా మీకు డబ్బు పంపిస్తాడు. ఏం రాసేడో ... చదవండి..." అంది అనసూయ.

రెండో కవరు విప్పేడు ప్రకాశరావు.

గౌరవనీయులు –పూజ్యులు అయిన నాన్నగారికి– అమ్మగారికి మీ రెండో అబ్బాయి... రాజారామ్– రాసే ఉత్తరం–

మీరు రాసిన వుత్తరం – చదివేను. సంగతులు అర్థమయ్యేయి. నేనూ– మీ కోడలు ఆ విషయం రెండ్రోజులు ఆలోచించేము. మీరు ఎంత మాత్రం వైజాగ్‌లో ఆపరేషన్ వేయించుకోవద్దు– కారణం అక్కడ డాక్టర్లు శ్రద్ధ అంతగా చూపరు– అందుకని... మీరు వెంటనే (ఆపరేషన్ నిమిత్తం) యిల్లును ఏదో రేటుకు అమ్మేసి సొమ్ము తీసుకుని అమ్మతో ఇక్కడకు వస్తే – ఆపరేషన్– జయప్రదంగా చేయిస్తాను. మీరూ అమ్మా– నాతో నే ఇక వుండవచ్చు. మీకు నేనూ.... మీ కోడలూ సేవలుచేస్తాం– అందుకు ఎప్పుడూ సిద్ధమే–

మీ అభిప్రాయం వెంటనే రాయండి...

మీ

–రాజారామ్.

ఉత్తరం చదివి భారంగా వూపిరి తీసుకున్నాడు ప్రకాశరావు. భార్య వేపు చూసేడు– ఆ చూపులో వున్న అర్థం ఆమె అర్థం చేసుకోలేక పోయింది.

"అనసూయ– వాడు చేయలేను– అని సూటిగా చెప్పేడు. నీ కొడుకు–నాకన్నా బీదవాడు.... నెలకు నాలుగువేలు జీతం – సొంత ఇల్లు – కారూ వుండీ– కన్న తండ్రి నోరు విడిచి అడుగుతే! ఉన్న ఇల్లు అమ్మేసి అక్కడకు వెళ్తే.... నాసొమ్ముతో ఆపరేషన్ చేయిస్తానన్నాడు... నయం– నాకు సేవలు చేయడానికి అతడికి.... అతని భార్యకూ డబ్బు

## వినూత్న శీర్షిక



## భలే కవలలు



### అల్లరి కవలలు

కిశోర్, అశోక్‌లు ఒకేలా వుండే కవలలు అశోక్ కన్నా కిశోర్ ఐదు నిమిషాలు పెద్దవాడు. వీళ్ళిద్దరూ చిత్తూరు జిల్లాలో ఉప విద్యాశాఖాధికారిగా పని చేస్తున్న శ్రీ రాఘవేంద్రరావు గారి సంతానం. వీళ్ళిద్దరూ ఐదవ తరగతి వరకు ప్రొద్దుటూరు బ్లూబెల్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో చదివారు.

స్కూల్ యూనిఫాంలో ఉండే ఈ కవలలని గుర్తించటంలో టీచరు తరచు పొరబడుతుండే వారు. వీళ్ళెంత తెలివైన వారో, అంతకు రెట్టింపు అల్లరి చేసేవారు.

ఓ సారి తెలుగు పీరియడ్ జరుగుతుండగా, ముందు బెంచీలో నున్న ఓ విద్యార్థిని కిశోర్ మెల్లగా గుండు సూదితో పొడిచాడు. ఆ విద్యార్థి వెనక్కు తిరిగి, తనను అశోక్ గుండుసూదితో గుచ్చాడని టీచర్‌కు రిపోర్టు చేశాడు. ఆ టీచర్ హెడ్ మిస్ట్రెస్‌కు రిపోర్టు చేసి అశోక్‌ను ఆఫీసు రూముకు పంపింది. వీళ్ళ అల్లరి తెలిసిన హెడ్ మిస్ట్రెస్ అశోక్‌ను బాగా శిక్షించింది. అపుడు చెప్పాడు అశోక్, "మేడం గుండుసూది గుచ్చింది నేను కాదు. అన్నయ్య కిశోర్" అని. జరిగిన పొరబాటుకు ఆమె ఎంతో విచారించింది. "నీవు వెళ్ళి కిశోర్‌ను పంపు" అంటే అశోక్ క్లాసు కెళ్ళి చూస్తే కిశోర్ టీచర్ పర్మిషన్ తీసుకుని బయటికి వెళ్ళిపోయాడు. ఆ విషయమే చెప్పడానికి మళ్ళీ ఆఫీసు రూములో నున్న హెడ్ మిస్ట్రెస్ దగ్గరకు వెళ్ళి "మేడం... కిశోర్... అంటూ ఏదో చెప్పబోతూండగా "అవును, నీ గురించి అశోక్ దెబ్బలు తిన్నాడు– ఆ దెబ్బలు నీ మూలంగానే జరిగింది" అంటూ బెత్తంతో వెండబెట్టింది. అపుడు అశోక్ "మేడం నేను అశోక్‌ను, అన్న కిశోర్ బయటకు వెళ్ళాడు" అన్నాడు ఏడుస్తూ. అనుకోని ఈ పొరపాటుకు హెడ్ మిస్ట్రెస్ ఎంతగానో విచారించింది.

శ్రీమతి వి. విజయలక్ష్మి
(ప్రొద్దుటూరు)

# చెక్కు చెదరని విరూపాక్షాలయం

హంపీ వెళ్ళేవారికి, కన్నుల కింపు కలుగజేసే స్థలం 'శ్రీ విరూపాక్ష దేవాలయం'. అదృష్టవశాత్తు, నాటి విధ్వంసకాండకు ఈ ఆలయం గురికాలేదు. హంపీ, విజయనగరంలో పెక్కు దేవాలయాలున్నా అవి శిథిలమై పర్యాటకులకు నాటి వైభవ అవశేషాలను మాత్రమే అందిస్తున్నాయి. కానీ విరూపాక్ష దేవాలయం మాత్రం, నాడూ- నేడూ పూజనీయమై నిల్చిపోయింది. దీనికి కారణం ఆ దేవాలయ వాస్తుయే కారణమని, వాస్తుశాస్త్రజ్ఞులు పేర్కొనడం నిజమేనన్పిస్తుంది.

దేవాలయం దర్శించే వారిని- ప్రప్రథమంగా ఆకర్షించేది అందమైన 'తూర్పు గోపురం' ఏభై రెండు మీటర్ల ఎత్తులో, తొమ్మిది అంతస్తులలో నిర్మితమయిన ఈ గాలిగోపురం క్రీ. శకం 1422-46లో ప్రౌఢ దేవరాయలు కాలంలో నిర్మింపబడింది. శ్రీకృష్ణదేవరాయలుచే మరమ్మత్తులకు నోచుకొని అందంగా మలచబడింది. తూర్పు గోపురం ద్వారా లోనికి ప్రవేశిస్తే, రెండవ ప్రాకారంలో, మూడు అంతస్తులతో నిర్మింపబడిన 'క్రిష్ణరాయ గోపురం' వస్తుంది. దీన్ని శ్రీకృష్ణ దేవరాయలు నిర్మించాడు. ఈ గోపుర ద్వారం గుండా లోనికి వెళ్ళి, విరూపాక్షుని దర్శించుకుంటారు.



విజయనగర ప్రభువుల ఇష్ట దైవం 'విరూపాక్ష స్వామి' శైవమత వ్యాప్తికి స్వయంగా స్వామియే సంకల్పించడం ఈ క్షేత్రం ప్రత్యేకత. ప్రౌఢ దేవరాయలు సాహిత్యాభిమాని. "మహాభారత కావ్యాన్ని సర్వజనామోదంగా, సర్వోత్కృష్టముగా రచించిన వారిని స్వయంగా తానే పల్లకి మోసి, ఊరేగించి సన్మానింతునని" రాజు ప్రోత్సహిస్తే, 'కుమారవ్యాసుడు, చామరసు'లను ఇద్దరు కవులు వేర్వేరు రీతులలో కావ్య రచన గావించారు. అయితే ఆవిష్కరణనాటికి, దురదృష్టవశాత్తు చామరసు కావ్యాన్ని . దొంగలు ఎత్తుకుపోగా, కుమార వ్యాసునకు రాజగౌరవం లభించింది. విధి లీలకు వగచిన చామరసు ఆత్మహత్యకు పాల్పడగా, విరూపాక్షుడు వారించి 'ప్రభులింగలీల' అను కావ్యము రచించి శైవమత వ్యాప్తికి తోడ్పడమని ఆదేశించాడు.

శైవమత వ్యాప్తికి శివుడే స్వయంగా స్ఫూర్తినిచ్చిన ప్రదేశం కనుకనే, వినాశకులచే నాశనమొందక, సొంపుగా నిల్చి స్థల మహత్యాన్ని నేటికీ చాటుతోంది ఈ విరూపాక్షాలయం.

– నిడమర్తి ఆదిలక్ష్మీప్రసాద్

## మలిపొద్దులో నువ్వూ నేను

అడగలేదు- వీళ్ళు.... మనకు ఉపకారం చేస్తారా?... నా వెర్రి- నీ ఆశ! నీ కొడుకూ అంతే! నా కొడుకూ అంతే- వీళ్ళను కన్న పాపానికి- వీళ్ళవల్ల మనం కష్టాలను అనుభవించ వలసిందే!.... వీళ్ళు తల్లి తండ్రుల మీద దయ, ప్రేమవున్న పుత్రులు కారే! "దయలేని పుత్రులు"... హుఁ- నా అవస్త నేను పడతాను.... నీకు ఇప్పటికైనా వాళ్ళ తత్వం అర్థమై వుంటుందనుకుంటాను." కుర్చీలోంచి లేస్తూ అన్నాడు ప్రకాశరావు.

గోడ గడియారం ఎనిమిది గంటలు కొట్టింది-

* * * * *

"ఏవండీ?" అనసూయ పిలుపుతో అంతవరకూ ఆలోచిస్తున్న ప్రకాశరావు ఆలోచన లోంచి తేరుకున్నాడు. అనసూయ వేపు చూసేడు. ఆమె మౌనంగా భర్త పక్కనే కూర్చుంది. ఆయన మొహంలో ఆందోళనను గుర్తించింది.

ఉదయం వెళ్ళి సాయంకాలానికి వచ్చేరు- పాపం భోజనం కూడా చేయలేదు. సొమ్ము తెస్తానని వెళ్ళేరు. స్నేహితులు అప్పు యివ్వలేనన్నారు కాబోలు... అనుకుని బాధ పడింది. అప్రయత్నంగా ఆమెకళ్ళు చెమర్చేయి- ఆమె వేపు చూసేడు ప్రకాశరావు. ఆమెను దగ్గరకు రమ్మని సంజ్ఞ చేసేడు. ఆమె దగ్గరగా జరిగింది.

"అనసూయా!" అన్నాడు ప్రకాశరావు.

అతని వేపు చూసింది – "చెప్పండీ!" అంది నెమ్మదిగా.

"ఆపరేషన్ ఎల్లుండి చేస్తానన్నారు డాక్టర్‌గారు... నేను అప్పుకోసం ఇద్దరు ముగ్గురి దగ్గరకు వెళ్ళేను. నోరు విడిచి అప్పు అడిగేను వారు 'సారీ' అన్నారు... మన అబ్బాయిల్లాగే! ఎలాగా అని ఆలోచించేను. నాకేం పాలుపోలేదు. అప్పుడు జ్ఞాపకం వచ్చింది... సుమారు ఆరేళ్ళక్రితం ... ఏదో బాపతు డబ్బు.. ఎనిమిది వందలు వచ్చేయి. ఆ డబ్బును పోష్టాఫీసులో వేసి సేవింగ్స్‌లో వేసేను... ఆ తర్వాత నీకు తెలియకుండా.. నెలనెలా ఏభైరూపాయలు వేసేను. మొత్తం సొమ్ము డ్రా చేసేను. ఇంకా మూడు వేలు వుంటేనే కానీ ఆపరేషన్ అవదు. అనసూయా! ఈ యిల్లును తనఖా పెట్టి- నాలుగు వేలు తెస్తాను..." అన్నాడు ప్రకాశరావు.

అతడి మాటలు విన్న అనసూయ ప్రకాశరావు వేపు చూసి.. దిగ్గుమని లేచి లోపలకు వెళ్ళి వెంటనే అక్కడకు వచ్చింది. ఆమె చేతిలో ఒక కవరు వుంది. ఆ కవరు అతడికి అందించింది. ప్రకాశరావు కవరు తెరచి చూసేడు. ఆశ్చర్యపోయేడు. అందులో ముప్ఫై వంద రూపాయల నోట్లు వున్నాయి...

"అనసూయా!" అన్నాడు ప్రకాశరావు.

"క్షమించండి! మీరు నెలనెలా యిచ్చే పించన్ సొమ్ములో ఒక ఏభైరూపాయలు పార్వతమ్మ గారి దగ్గర చీటీ కడ్తూ వున్నాను.... ఎందుకంటే ఈ సంవత్సరం మీతో కలసి రామేశ్వరం ... కంచి వెళ్దామని... (కానీ... మీరు ఆపరేషన్ కోసం డబ్బుకి యిబ్బంది పడుతూవుంటే వూరుకోలేక పోయాను)మీరు ఉదయం బయటకు వెళ్ళగానే.... నేనూ... పార్వతమ్మ గారింటికి వెళ్ళి సొమ్ము అవసరం అని చెప్పేను. అదృష్టం కొద్దీ- ఈ రోజే చీటీ పాట... నాకు యిమ్మని అంతా అన్నారు. సొమ్ము తీసుకుని వచ్చాను. ఏ వండీ మీకు చెప్పకుండా యీపని చేసినందుకు నన్ను మన్నించండీ!.... ప్రాధేయంగా అంది అనసూయ.

"అనసూయ! మనం భార్యా భర్తలం! మనలో మనకు క్షమాపణలు ఏమిటి?... ఈ జీవితం అంతా నీకు ... నేనూ... నాకు నువ్వు తోడుగా వుంటామని ఆ రోజు- అదే- పెళ్ళిరోజు అగ్ని హోత్రం ముందు పెద్దల ముందు ప్రమాణం చేశాం. ఆ ప్రమాణాన్ని మర్చిపోకుండా .. మనమిద్దరం... ఈ మిగిలిన జీవితం గడుపుదాం- ఈ జీవితమనే బాటలో మనం ఒక బాటసారులం... ఇకపోతే – మన పిల్లలు... వారు రెక్కలొచ్చిన పక్షులు- వారి మార్గమే తప్ప వెనక వున్న – వెనకపడిపోయిన మనల్ని చూడరు- వారి దారే వారిది... – వారు మనకు పుత్రులుకారు- మన పాలిట దయలేని పుత్రులు-" అన్నాడు ఆవేశంగా ప్రకాశరావు.

"–అదేఁ- మాటలు- పదండి డాక్టర్ దగ్గరకి వెళ్దాం" అంది అనసూయ గుమ్మం వేపు వెళ్తూ- ఆమెను అనుసరించేడు ప్రకాశరావు.

●